TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 237 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ మంగళవారం.24.03.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

రిపోర్టర్లు కావలెను

TGTEL/25/A1907 అమృత్ తెలంగాణ తెలుగు దిన పత్రిక

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న

TGTEL/25/A1907 అమృత్ తెలంగాణ తెలుగు దిన పత్రిక

మీకు సరైన వేదిక... అన్ని జిల్లాలు, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది.

ఇంకెందుకు ఆలస్యం

9849973404, 6304156955


వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

# ఉద్యోగులకు రూ.1.20 కోట్ల బీమా

హైదరాబాద్ అమృత్ తెలంగాణ: రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ప్రవేశపెట్టిన రూ.1.20 కోట్ల ప్రమాద బీమా పథకం దేశ చరిత్రలోనే చారిత్రక నిర్ణయమని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన విద్యుత్ ఉద్యోగుల కుటుంబాలకు సోమవారం అసెంబ్లీ హాల్లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి రూ.కోటి చొప్పున చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు దురదృష్టవశాత్తు విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోతే ఆ కుటుంబం రోడ్డున పడే ప్రమాదం ఉందని అన్నారు. యజమానిపై ఆధారపడిన జీవితాలు తారుమారవుతున్న తీరును గమనించిన తమ ప్రభుత్వం, మంత్రి వర్గంలో చర్చించి ఈ సాహసోపేతమైన నిర్ణయం తీసుకుందని చెప్పారు.

తాము ప్రవేశపెట్టిన పథకాలు భవిష్యత్‌లో ఏ ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చినా వాటిని అమలు చేసేలా పకడ్బందిగా రూపొందించామని సీఎం అన్నారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల్లో మనోధైర్యం నింపేందుకే అసెంబ్లీ సమావేశాల సమయంలో చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టామని వివరించారు. ముందుగా సింగరేణిలో ని 41 వేలమందికి, విద్యుత్ శాఖలోని 51 వేల మంది ఉద్యోగులకు అమలు చేశామన్నారు. నేటి నుంచి రాష్ట్రంలోని 7.57 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఈ పథకం వర్తిస్తుందని సీఎం ప్రకటించారు. సీపెక్ సర్వే ప్రకారం గుర్తించిన రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు రూ.5 లక్షల ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని ప్రవేశపెట్టామని తెలిపారు.

రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద వైద్య ఖర్చుల పరిమితిని రూ. 5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామన్నారు. దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ(ఎస్పీడీసీఎల్)లో అసిస్టెంట్ లైన్‌మెన్‌గా విధులు నిర్వహిస్తూ 2025 అక్టోబర్ 10న మరణించిన వరుస సురేష్, అలాగే మహబూబ్ నగర్ సర్కిల్ సివిల్ విభాగంలో ఆర్టిజన్‌గా పనిచేస్తూ 2025 ఏప్రిల్ 19న మరణించిన ముక్తార్ బేగ్ కుటుంబాలకు సీఎం ఈ సందర్భంగా చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, డి.శ్రీధర్‌బాబు, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దనసరి అనసూయ సీతక్క, జూపల్లి కృష్ణారావు, గడ్డం వివేక్, మహ్మద్ ఆజహరుద్దీన్, ఇందన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## బ్యాంకులకు నగదు కటకట



ముంబయి :అమృత్ తెలంగాణ: భారత బ్యాంకింగ్ వ్యవస్థ తీవ్ర నగదు కొరతను ఎదుర్కొంటుంది. బ్యాంక్‌ల్లో ద్రవ్య లభ్యత ఒక్కసారిగా భారీ లోటులోకి జారుకుంది. ఈ ఏడాది ఫిబ్రవరి 1 నుంచి మార్చి 15 వరకు రోజువా రి సగటున రూ.2.50 లక్షల కోట్ల నగదు మిగులు ఉండగా.. ప్రస్తుతం అది రూ.65,900 కోట్ల (7.01 బిలియన్ డాలర్లు) లోటుకు చేరకుంది. ఇది గతేడాది డిసెంబర్ 29 తర్వాత నమోదైన అత్యధిక లోటు స్థాయి. ప్రస్తుతం పరిస్థితి ఒక్కసారిగా తలకిందులైంది. 2026 సంవత్సరంలో ఇంతటి స్థాయిలో నగదు కొరత ఏర్పడటం ఇదే తొలిసారి. ప్రధానంగా భారీగా పన్ను చెల్లింపులు జరగడం, విదేశీ మారక ద్రవ్య మార్కెట్‌లో రూపాయి తీవ్రంగా పతనం కావడంతో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) తీసుకున్న చర్యలతో నగదు లభ్యత తగ్గింది.

ప్రధాన కారణాలు..

ఆర్థిక సంవత్సరం 2025- 26 ముగింపు నేపథ్యంలో అడ్వాన్స్ టాక్స్, జీఎస్టీ రూపంలో భారీగా నగదు బ్యాంకుల నుంచి బయటకు వెళ్లడం ప్రధాన కారణమని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ప్రిన్సిపల్ ఎకనామిస్ట్ సాక్షి గుప్తా తెలిపారు. పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ ఉద్రిక్తతల వల్ల రూపాయి విలువపై ఒత్తిడి పెరిగింది. దీన్ని అడ్డుకునేందుకు మార్చి నెలలో ఆర్‌బీఐ సుమారు 20 బిలియన్‌డాలర్ల మేర విదేశీ మారక ద్రవ్యాన్ని మార్కెట్‌లోకి విడుదల చేసింది. నగదు కొరత ప్రభావంతో స్వల్పకాలిక రుణాల రేట్లు ఆర్‌బీఐ పాలసీ రేటు 5.25 శాతం కంటే 10 బేసిస్ పాయింట్లు పెరిగి 5.35 శాతానికి పెరిగింది. ఇది బ్యాంక్‌ల్లోని నగదుపైనా ఒత్తిడి పెంచింది. ఆర్థిక ఒత్తిడి మార్చి 31 తర్వాత తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు. ఆర్థిక సంవత్సరం ముగింపులో ప్రభుత్వం చేసే ఖర్చుల వల్ల తిరిగి వ్యవస్థలోకి నగదు చేరుతుందని అంచనా వేస్తున్నారు.

## స్పీకర్‌కు బీఆర్ఎస్ ప్రయివేటు బిల్లు నోటీసు



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ:ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించే ప్రయివేటు సభ్యుడి బిల్లుకు సంబంధించిన నోటీసును స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి అందజేశారు. ఈ ప్రయివేటు మెంబర్ బిల్లుతో ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించే అవకాశం ఉంటుందని కేటీఆర్ వెల్లడించారు.

## ఫిలిప్పీన్స్‌కు బియ్యం ఎగుమతి పెద్ద స్కామ్



హైదరాబాద్ అమృత్ తెలంగాణ: ఫిలిప్పీన్స్‌కు బియ్యం ఎగుమతి పెద్ద స్కామ్ అనీ, దానిపై విచారణకు హౌస్ కమిటీ వేయాలని స్పీకర్‌ను బీఆర్ఎస్ ఎల్పీ ఉపనేత టి.హరీశ్‌రావు డిమాండ్ చేశారు. బియ్యం ఎగుమతి చేయడానికి పెట్టుకున్న అడ్వైజర్ ఘరానా మోసగాడు.. ఈడీ, సీబీఐ కేసులున్న వ్యక్తిని ఎలా అడ్వైజర్‌గా నియమించుకున్నారు? అది నిజమా? కాదా? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దీనిపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పందిస్తూ...బియ్యం ఎగుమతికి సంబంధించి మీరు రికమండ్ చేసిన వ్యక్తికి ఇవ్వడానికి ఒప్పుకోకపోతే అవినీతి జరిగినట్టా హరీశ్‌రావు అంటూ ధీటుగా సమాధానమిచ్చారు. సోమవారం శాసనసభలో జరిగిన ప్రశ్నోత్తరాల సమయంలో ఫిలిప్పీన్స్‌కు బియ్యం ఎగుమతులు అనే అంశంపై హరీశ్‌రావు, పల్లారాజేశ్వర్‌రెడ్డి పలు ప్రశ్నలను సంధించారు.

హరీశ్‌రావు మాట్లాడుతూ...ప్రేమ్‌చంద్ గార్గే ఇచ్చిన సలహా వల్ల రాష్ట్రానికి నష్టం జరిగింది వాస్తవం కాదా? అని నిలదీశారు. ఫిలిప్పీన్స్‌కు బియ్యం ఎగుమతి కోసం ఎంఓయూ చేసుకున్నామని ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుండగా..ఇప్పుడు అది పెద్ద స్కామ్‌గా మారిందని ఆరోపించారు. నాఫెడ్ సంస్థ ముందే డబ్బులు ఇస్తామని హామీనిస్తే బియ్యం ఇయ్యకుండా ప్రయివేటు సంస్థకు ఎందుకు ఇవ్వాల్సి వచ్చిందని ప్రశ్నించారు. ఎగుమతి 27,500 మెట్రిక్ టన్నుల వద్దనే ఎందుకు ఆగిపోయిందని నిలదీశారు.

ఏడాదిగా 7500 మెట్రిక్ టన్నుల బియ్యం కాకినాడ పోర్టులో ముక్కిపోతున్నది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. గోదాం, హ్యాండ్లింగ్ చార్జీల భారం ప్రభుత్వం మీద పడట్లేదా? అని అడిగారు. వాటాలు తేలకపోవడమే ఎగుమతి ఆగిపోవడానికి కారణం కాదా? అని ప్రశ్నించారు. కొందరి తీరుతో ప్రభుత్వా నికి పెద్ద ఎత్తున నష్టం జరిగిందని ఆరోపించారు. హౌస్ కమిటీ వేస్తే నిరూపించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ సభ్యులు పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ..రైతులకు సన్నవడ్లకు సంబంధించి రూ.1208 కోట్ల బోనస్ ఎప్పుడిస్తారని ప్రశ్నించారు. రైతుల నుంచి ధాన్యాన్ని ఆలస్యంగా సేకరించడాన్ని తప్పుబట్టారు. మరిన్ని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు.

నిరాధార ఆరోపణలతో తప్పుదోవ పట్టించొద్దు : ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

సభలో నిరాధార ఆరోపణలు చేయడం హరీశ్‌రావుకు తగదని రాష్ట్ర మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సూచించారు. మీరు రికమండ్ చేసిన వ్యక్తికి బియ్యం ఎగుమతి ఒప్పందం ఇవ్వకపోతే అవినీతి జరిగినట్టా? ఏ అధికారి దగ్గరకు వెళ్లి ఒత్తిడి చేశారో చెప్పాలా? అంటూ హరీశ్‌రావును ప్రశ్నించారు. ఫిలిప్పీన్స్‌కు బియ్యం ఎగుమతిలో ఎలాంటి మధ్యవర్తులు లేరనీ, నేరుగా ఆ దేశ ప్రభుత్వంతో మన సర్కారు లక్ష మెట్రిక్ టన్నుల బియ్యం ఎగుమతి చేసేందుకు ఒప్పందం కుదుర్చుకున్నదని స్పష్టం చేశారు. మొదటి విడతలో 12,750 మెట్రిక్ టన్నులు, రెండో విడతలో 10 వేల మెట్రిక్ టన్నులు మొత్తంగా 22,750 మెట్రిక్ టన్నుల బియ్యం ఎగుమతి చేశామనీ, క్వింటాకు రూ.3,600 చొప్పున అమ్మామని వివరించారు. గోదాముల్లో నిల్వ, ఇన్సూరెన్స్, తదితరాలన్నింటినీ ఆ దేశ ప్రభుత్వమే భరిస్తున్నదని తెలిపారు.

ఎఫ్‌సీఐ గ్రేడ్-ఏ రకానికి నియమించి రూ.3,446 కంటే ఇది అధికమని చెప్పారు. ఆ దేశానికి బియ్యం ఎగుమతుల ద్వారా ఇప్పటి వరకూ రూ. 81.90 కోట్ల ఆదాయం వచ్చిందనీ, రూ.1.13 కోట్ల నికర లాభం వచ్చిందని వివరించారు. ఫిలిప్పీన్స్‌లో ఏర్పడిన రాజకీయ సంక్షోభం వల్ల ఎగుమతుల విషయంలో ఆలస్యం జరుగుతున్నదని తెలిపారు. 2025 సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి ఫిలిప్పీన్స్ ప్రభుత్వం విదేశాల నుంచి బియ్యం దిగుమతులపై సాధారణ నిషేధం విధించినప్పటికీ...తెలంగాణ నుంచి కొనుగోలు చేస్తున్న బియ్యం విషయంలో ప్రత్యేక అనుమతి మంజూరు చేసిందని తెలిపారు. కేంద్రం 54 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణకే అనుమతించిందనీ, అయినా, రాష్ట్ర ప్రభుత్వం ముందుకొచ్చి ఖరీఫ్ సీజన్‌లో రైతుల నుంచి 71.86 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించిందని వివరించారు. గతం కంటే అధిక ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామనీ, రైతుల నుంచి గింజ లేకుండా కొంటున్నామని స్పష్టం చేశారు.

## పెట్టుబడుల పేరుతో భారీ మోసం



హైదరాబాద్. అమృత్ తెలంగాణ: మల్టీ లెవల్ మార్కెటింగ్ పేరుతో భారీ కుంభకోణం నగరంలో వెలుగులోకి వచ్చింది. క్యూనెట్ పేరుతో దేశవ్యాప్తంగా వేల కోట్లను వసూళ్లు చేసిన నిందితులను సీసీఎస్ పోలీసులు అరెస్టు చేశారు. 11మంది మహిళలతోపాటు మొత్తం 32 మందిని అరెస్టు చేసిన పోలీసులు వారి నుంచి కీలక పత్రాలు, కంప్యూటర్లును స్వాధీనం చేసుకున్నారు. సోమవారం హైదరాబాద్ బషీర్‌బాగ్‌లోని పాత పోలీస్ కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హైదరాబాద్ సీపీ సజ్జనార్ వివరాలు వెల్లడించారు. సులువుగా డబ్బులు సంపాదించాలని వ్యాపారవేత్త వహాన్ పథకం ప్రకారం 'క్యూఐ గ్రూప్'ను ఏర్పాటు చేశాడు. కొంత మందితో కలిసి సెల్లింగ్ మల్టీ లెవల్ మార్కెటింట్ పేరుతో 'క్యూనెట్'గా విస్తరించాడు.

హాంకాంగ్ కేంద్రంగా గతంలో గోల్డ్ క్వెస్ట్, క్వెస్ట్ నెట్ పేర్లతో దేశవ్యాప్తంగా విస్తరించాడు. 1998 నుంచి వివిధ సంస్థల పేర్లతో మోసాలకు పాల్పడుతున్నారు. ఈ ముఠా ప్రధానంగా సాఫ్ట్‌వేర్ ఉద్యోగులను, నిరుద్యోగులను, గృహిణులను, వ్యాపారవేత్తలను లక్ష్యంగా చేసుకుని మోసాలకు పాల్పడుతున్నారు. నిందితులు హైటెక్ సిటీలోని ప్రముఖ హోటళ్లలో సమావేశాలు నిర్వహించి ఈ-కామర్స్ వ్యాపారం, పెట్టుబడుల పేరుతో ప్రజలను ఆకర్షించారు. రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు పెట్టుబడి పెడితే రెండేండ్లలో రూ.3 నుంచి రూ.4 కోట్ల వరకు లాభం వస్తాయని బాధితులు నమ్మించారు. బాధితులు డబ్బు చెల్లించిన తర్వాత వారి ప్రమేయం లేకుండానే ఆ మొత్తాన్ని వస్తువుల కొనుగోలుకు మళ్లించి, వాటిని కంపెనీ ఇచ్చిన బహుమతులుగా నమ్మించేవారు. ఇందులో చేర్పించిన వారికి కమీషన్లు ఇస్తామని గాలం వేశారు. హైదరాబాద్‌లో 22 మంది బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన సీసీఎస్ పోలీసులు విచారణ చేపట్టారు. 30 బృందాలను ఏర్పాటు చేసి దేశవ్యాప్తంగా సోదాలు నిర్వహించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్నాటక రాష్ట్రాల్లో ఏకకాలంలో చేపట్టిన ఆపరేషన్‌లో 32 మంది నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ప్రస్తుతం నమోదైన నాలుగు కేసుల్లో 11 మంది బాధితుల నుంచి సుమారు రూ.75 లక్షల మేర వసూళ్లు చేసినట్టు తేలిందని సీపీ తెలిపారు. మిగిలిన నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయన్నారు. మల్టీలెవల్ మార్కెట్ పేరుతో భారీ మోసాలు జరుగుతున్నాయని వాటి పట్ల జాగ్రత్తగా ఉండాలని సీపీ సూచించారు. మోసపూరిత మల్టీ లెవల్ మార్కెటింగ్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. బాధితులు ఎవరైనా ఉంటే వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు.

## ఒకటో తేదీనే వేతనాలిస్తున్నాం

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: గత ప్రభుత్వం ప్రతి నెలా 15వ తేదీ తర్వాత జీతాలిస్తే తమ ప్రభుత్వం ప్రతి నెలా ఒకటో తేదీనే ఇస్తున్నదనీ, ఇది ఉద్యోగుల పట్ల తమకున్న చిత్తశుద్ధి అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. బీఆర్ఎస్ సర్కారు మూడు డీఏలను పెండింగ్‌లో పెట్టిపోతే వాటిని క్లియర్ చేశామని చెప్పారు. ఆనాడు మూడు డీఏలు పెట్టిపోకపోతే ఇప్పుడు డీఏలు పెండింగ్‌లో పడేవా? అని హరీశ్‌రావును ప్రశ్నించారు. సోమవారం శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో వేతన సవరణ కమిషన్, నివేదిక, నూతన వేతన స్కేలు అమలు, రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు, ఐదు పెండింగ్ డీఏలపై బీఆర్ఎస్ ఎల్పీ ఉపనేత టి.హరీశ్‌రావు, బీఆర్ఎస్ సభ్యులు కేపీ.వివేకానంద, కల్వకుంట్ల సంజయ్ అడిగిన ప్రశ్నలకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సమాధానాలిచ్చారు. రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల భారం తప్పించుకునేందుకు గత ప్రభుత్వం ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును మరో మూడేండ్లకు పెంచింది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు పెంచడంతో 17వేల మంది ఉద్యోగుల పదవీ విరమణ ప్రయోజనాల భారం ప్రజా ప్రభుత్వం పైపడిందని తెలిపారు.

# ప్రభుత్వ లక్ష్యాలను సమర్థవంతంగా అమలు చేయాలి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ప్రజావాణి పోర్టల్ లో నమోదైన ఫిర్యాదులను నెల రోజుల్లోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిష అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల అర్జీలను ఆయన స్వయంగా స్వీకరించారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, సామాజిక భద్రతా పెన్షన్లు, ఉపాధి హామీ పనులు, భూభారతి సమస్యలు తదితర అంశాలకు సంబంధించి మొత్తం 93 అర్జీలు రావడం జరిగిందని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ఈ సందర్భంగా వివిధ శాఖల జిల్లా అధికారుల సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి (CPGRAMS) ద్వారా అందే ఫిర్యాదులను 30 రోజుల్లోపు పరిష్కరించాలని, మండల స్థాయిలో ఎంపిడిఓలు, ఇతర అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి, యాక్షన్ టేకెన్ రిపోర్ట్‌లను పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. పదేపదే ఒకే సమస్యపై ఫిర్యాదులు రాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని, అప్పీల్ కేసులను రెండు మూడు రోజుల్లోనే పరిష్కరించాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులకు అందించే భోజన నాణ్యత విషయంలో రాజీ పడకూడదని, కొత్త మెనూ ప్రకారం బ్రేక్ ఫాస్ట్, లంచ్, డిన్నర్ సకాలంలో అందించాలని, పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. బియ్యంలో పురుగులు వచ్చినట్లైతే సరఫరాదారుల నుంచి సరుకులను తిరిగి పంపించి, నాణ్యమైనవి తెప్పించాలని ఆదేశించారు. పెంచిన రేట్ల ప్రకారం సరుకుల సరఫరా సక్రమంగా ఉండాలని, ప్రత్యేక అధికారులు వారానికి కనీసం రెండుసార్లు హాస్టళ్లను సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని స్పష్టం చేశారు. అలాగే, వివిధ ప్రభుత్వ శాఖల పేరుతో ఉన్న మున్సిపల్ ఆస్తి పన్ను బకాయిలను వెంటనే చెల్లించాలని, సంబంధిత హెచ్.ఓ.డి లు ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు. ఏప్రిల్ 1 నుండి 7 వరకు నిర్వహించే 'ఆరోగ్య వారోత్సవాల'ను విజయవంతం చేయాలని ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా 'ఫుడ్ సేఫ్టీ మేళాలు' నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. అనంతరం పవిత్ర రంజాన్ మాసంలో నిరంతరం సేవలందించినందుకు గాను జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు, సిబ్బందిని అమన్ ఫౌండేషన్ స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ ప్రజావాణి లో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఆర్డీఓ స్రవంతి, డిఆర్డీఓ రవీందర్, డివైఎస్ఓ శ్రీనివాస్, డిఎండబ్ల్యూఓ కలీం, డిపిఓ రమేష్, తహసీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ రాజు, ఫౌండేషన్ అధ్యక్షుడు అర్ఫాత్ ఖాన్, ఫౌండేషన్ ప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర స్థాయి రెండో ఎడిషన్ సీఎం కప్‌లో ఆదిలాబాద్ జిల్లా ఘనత



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన రెండో ఎడిషన్ సీఎం కప్ క్రీడా పోటీలలో ఆదిలాబాద్ జిల్లా అద్భుత ప్రతిభ కనబరిచి ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచిన సందర్భంగా సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో క్రీడాకారులను జిల్లా కలెక్టర్ రాజర్షిషా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు వివిధ పారామీటర్ల ఆధారంగా నిర్వహించిన ఈ పోటీల్లో ఆదిలాబాద్ జిల్లా అత్యధికంగా 82 పాయింట్లు సాధించి రాష్ట్రంలోనే ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ చారిత్రాత్మక విజయం సాధించిన ఆదిలాబాద్ జిల్లాకు చెందిన 50 మంది క్రీడాకారులు రేపు హైదరాబాద్‌లో జరగనున్న ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొననున్నారని, జిల్లా సాధించిన ఈ ఘనతపై జిల్లా ఉన్నతాధికారులతో కలిసి కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, డివైఎస్ఓ శ్రీనివాస్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# అనంతపూర్ గ్రామస్తులకు న్యాయం చేయాలని, అదిలాబాద్ జిల్లా కలెక్టర్ కి గ్రామస్తులతో కలిసి వినతి పత్రం అందించిన ఆడే జైపాల్



అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ : గుడిహత్నూర్: గుడిహత్నూర్ మండలంలోని ధామన్ గూడ గ్రామపంచాయతీ పరిధిలోని ఆనంతపూర్ గ్రామస్తులకు, అటవీ శాఖ అధికారులు ఈ ప్రాంతం అటవీ శాఖ అధీనం ఉందని, 4 నేలల లోపు ఊరుని ఖాళీ చేసిపోవాలని, ఇబ్బంది పెడుతున్నారనే విషయని, గ్రామస్తులతో కలిసి ఆడే జైపాల్ వినతి పత్రం ద్వారా వారి సమస్యను లిజిల్లా అధికారి రాజర్షి షా దృష్టికి తీసుకెళ్లడంతో, ప్రశాంతంగా వారి సమస్యను విని, అర్థం చేసుకొని న్యాయం చేయాలని DFO బాజీరావు పాటిల్(IFS) కి ఫార్వర్ చేశారు. వెంటనే వెళ్లి DFO ని కలవండి అని సూచించారు. ఆ తర్వాత DFO బాజీరావు పాటిల్ (IFS) ని కలవడంతో అనంతపూర్ గ్రామస్తుల ఆవేదనను తెలుసుకున్నా తరువాత సానుకూలంగా స్పందిస్తూ, ఫారెస్ట్ పరిధిలో లేని ప్రభుత్వ భూమి ఉందని, ఆ భూమికి సంబంధించిన వివరాలు ఇచ్చోడ FRO కి ఫార్వర్డ్ చేస్తున్నానని పేర్కొన్నారు.

స్థలాన్ని పరిశీలించి, జిల్లా అధికారి సహకారంతో విలేజ్ సంబంధించిన మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా ప్రయత్నం చేస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశాలలో ఆడే క్రాంతి కుమార్ , శ్రీకర్ గౌడ్ , తెలంగే కైలాస్ మరియు గ్రామస్తులు ఉన్నారు.

# ఐటీడీఏలో 'డిజిటల్' విప్లవం: ఫిర్యాదుల పరిష్కారానికి 'ఐటీడీఏ పల్స్'

అమృత్ తెలంగాణ ఉట్నూర్ న్యూస్ గిరిజన ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారంలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంచే లక్ష్యంతో ఉట్నూరు ఐటీడీఏ మరో కీలక మైలురాయిని అధిగమించింది. ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు, వేగంగా పరిష్కరించేందుకు వీలుగా ఫిర్యాదుల స్వీకరణ వ్యవస్థను పూర్తిగా డిజిటలైజ్ చేశారు. 'ఐటీడీఏ పల్స్' (ITDA Pulse) పేరుతో రూపొందించిన ఈ నూతన ప్లాట్‌ఫామ్‌ను ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి (PO) యువరాజ్ మర్మట్ సోమవారం ప్రారంభించారు. ఇకపై ఐటీడీఏకు వచ్చే ప్రతి ఫిర్యాదు ఈ నూతన వ్యవస్థలోనే నమోదవుతుందని పీవో స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో ఫిర్యాదుల పరిష్కారానికి నిరంతర పర్యవేక్షణ అత్యంత కీలకమని, ఈ డిజిటల్ వ్యవస్థ ద్వారా ప్రతి అధికారిని జవాబుదారీగా ఉంచే అవకాశం కలుగుతుందని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల స్థితిగతులను ఉన్నతాధికారులు నేరుగా పర్యవేక్షించవచ్చని, దీనివల్ల విధి నిర్వహణలో నిర్లక్ష్యానికి తావుండదని పేర్కొన్నారు.

QR కోడ్‌తో ఫిర్యాదు స్థితిగతుల పరిశీలన:

ఈ వ్యవస్థలో భాగంగా ప్రతి ఫిర్యాదుదారునికి ఒక ఎలక్ట్రానిక్ ఫిర్యాదు కార్డును జారీ చేస్తారు. ఈ కార్డుపై ఉండే క్యూఆర్ QR కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా బాధితులు తమ ఫిర్యాదు ఏ దశలో ఉంది? ఏ అధికారి వద్ద పెండింగ్‌లో ఉంది? వంటి వివరాలను నేరుగా తమ మొబైల్ ఫోన్లలోనే తెలుసుకోవచ్చు. దీనివల్ల ప్రజలు పదేపదే కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదని పీవో వివరించారు.



త్వరలో వాట్సాప్, ఆన్‌లైన్ పోర్టల్ సేవలు:

సాంకేతికతను సామాన్యులకు మరింత చేరువ చేస్తూ, త్వరలోనే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) సహాయంతో వాట్సాప్ ద్వారా కూడా ఫిర్యాదులు చేసే వెసులుబాటు కల్పిస్తామని యువరాజ్ మర్మట్ వెల్లడించారు. అలాగే ప్రత్యేక ఆన్‌లైన్ పోర్టల్‌ను కూడా త్వరలో అందుబాటులోకి తీసుకువస్తామని, తద్వారా ప్రజలు ఎక్కడి నుంచైనా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావచ్చని ఆయన తెలిపారు.

# కర్నాటకలో జాతీయ స్థాయి అవార్డు అందుకోబోతున్న డా. రాజ్ కుమార్ జాదవ్ కి హృదయపూర్వక అభినందనలు

అమృత్ తెలంగాణ బోథ్ న్యూస్ ఇటు ప్రభుత్వ అధికారి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, ఎందరినో మన్ననలు పొందుతూ, అటు ప్రజా మరియు కుల చైతన్య కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, అన్ని వర్గాలతో మమేకమై సామాజిక సేవలందిస్తూ, పేదలకు నిస్వార్థ వైద్య ఆరోగ్య సేవలు అందిస్తున్న డా. రాజ్ కుమార్ జాదవ్‌లి నిర్విరామ కృషి ఎన్నో మందికి ఆదర్శంగా నిలుస్తోంది. ఈ సేవలకు గుర్తింపుగా, "గ్లోబల్ గోర్ అసోసియేషన్" బంజారా సోషల్ / కల్చరల్ అకాడమీ నిర్వహిస్తున్న అంతర్జాతీయ అవార్డులకు ఎంపిక కావడం మహబూబాబాద్ జిల్లాకు గర్వకారణం. కర్ణాటక రాష్ట్రంలోనిలి విజయనగర జిల్లాలో నిర్వహించే అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో పాల్గొని అవార్డు అందుకోబోతున్న సందర్భంగా, తెలంగాణ రాష్ట్రం బంజారా గోర్ సమాజ్ తరపున ప్రత్యేకమైన ధన్యవాదాలు గర్వకా భావిస్తున్నాము డా.



రాజ్ కుమార్ జాదవ్ కి మా గోర్ బంజారా తరపున హృదయపూర్వక తదితరులు శుభాభినందనలు

# రైల్వే అండర్ బ్రిడ్జి పనులు వెంటనే చేపట్టాలి.లేదా ప్రజలకు పాత రోడ్డును తెరిపించాలి- మాజీ మంత్రి జోగు రామన్న డిమాండ్




కలెక్టర్కు వినతిపత్రం అందజేస్తున్న మాజీ మంత్రి జోగు రామన్న



మాట్లాడుతున్న మాజీ మంత్రి జోగు రామన్న

**అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్** మాజీమంత్రి జోగు రామన్న ఆధ్వర్యంలో రైల్వే అండర్ బ్రిడ్జ్ పనుల పరిష్కారాన్ని కోరుతూ తాంసి బస్టాండ్ లో ధర్నా కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల పట్ల ప్రభుత్వం తక్షణం స్పందించి గుంతలను కూడిపి యధావిధిగా రాకపోకలను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. అలాగే జిల్లా కలెక్టర్ ను కలిసి స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కలెక్టర్ కు వివరించారు. తక్షణం స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు




హాజరైన ప్రజలు

# గ్రామ కార్యదర్శి పై ఇచ్చిన ఫిర్యాదు ఉపసంహారణ

**తప్పును హుందాగా ఒప్పుకున్న ఉప సర్పంచ్.......**

**సమసిన వివాదం ఊపిరి పీల్చుకున్న గ్రామపంచాయతీ పాలకవర్గం........**

నిర్మల్ జిల్లా చాక్ పల్లి మార్చ్ 23 చాక్పల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి అంక నరేష్, పై క్షణికావేశంతో విషయాన్ని పూర్తిగా అర్థం చేసుకోకుండా చేసిన ఫిర్యాదును చాక్ పల్లి ఉప సర్పంచ్ కళ్యాణ్ ప్రవీణ్ పటేల్ ఉపసంహరించుకున్నారు గ్రామ సర్పంచ్ మాదరి సుధాకర్, అధ్యక్షతన సోమవారం జరిగిన గ్రామ సభలో అన్ని వార్డుల మెంబర్లు హాజరై ఉప సర్పంచ్ ఇచ్చిన ఫిర్యాదు పై చర్చించారు అందరి ఏకాభిప్రాయంతో అనుభంద గ్రామం బూరుగుపల్లి కె లో నూతన అంగన్వాడి భవన నిర్మాణానికి తీర్మానం రాసి ఇచ్చారు తదనంతరం ఉప సర్పంచ్ తో కలిసి నర్సాపూర్ జి పోలీస్ స్టేషన్ లో వెళ్లి ఇచ్చిన ఫిర్యాదును ఉపసంహరించుకునేందుకు అంగీకరించారు అంగన్వాడి భవన నిర్మాణానికి సంబంధించిన ప్రోసిడింగ్ కాపీ తీసుకునేందుకు గ్రామ సర్పంచ్ అయిన మ్యాదరి సుధాకర్ ను పిలవకపోవడం పై ప్రశ్నించారు ఏదైనా సమస్య ఉంటే గ్రామపంచాయతీలో అందరి సమక్షంలో చర్చించి గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు ఇలా ఈ వివాదం సద్దుమణిగింది



పంచాయతీ కార్యదర్శి పై పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదును వాపాస్ తీసుకున్న ఉప సర్పంచ్ ప్రవీణ్ పటేల్

# ఉచిత పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్

ఆలేరు రూరల్: అమృత్ తెలంగాణ: గ్రామంలో పశుసంవర్ధక అభివృద్ధి కోసం సర్పంచ్ మమత సంతోష్ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించబడింది. ఈ శిబిరంలో పశువులకు గర్భకోశ సంబంధిత టీకాలు, గాలి కుంటు నివారణ టీకాలు, వివిధ రకాల వైద్య చికిత్సలు అందించబడినాయి. మొత్తం 70 పశువులకు వైద్య సేవలు అందించటం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ సహాయ సంచాలకులు డా.రాజశేఖర్, పశువైద్యాధికారులు డా. చైతన్య,డా.నవీన్ హాజరై పశువులకు చికిత్సలు అందించారు. అలాగే గోపాలమిత్ర సూపర్వైజర్ భాను, వీఎలో శ్రీనివాస్, ఉప సర్పంచ్ మద్దెల నరేష్, వార్డ్ సభ్యులు జవ్వాజి ప్రదీప్, ఎర్ర దేవేంద్ర, తుంగ సుస్మిత పాల్గొన్నారు.గోపాలమిత్రలు కృష్ణ, సుధాకర్, శ్రీకాంత్, కుమారస్వామి, వరలక్ష్మి మరియు రైతులు కరికి బీరయ్య, వస్పురి రాజయ్య తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మహిళ సామాజిక పరివర్తన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గ్రామ పాలక మండలికి సన్మానం....




నర్సాపూర్ జి పాలకవర్గ సభ్యులను సన్మానిస్తున్న దృశ్యం

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి మార్చ్ 23 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జిమండల కేంద్రంలో నర్సాపూర్ జి మండల మహిళ మండలి ఇంచార్జ్ బర్కుంట ముత్తవ్వ ఆధ్వర్యంలో ఈ రోజు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మహిళా సామాజిక పరివర్తన సంక్షేమ సంఘం జిల్లా చైర్ పర్సన్ మనుబర్తి నిర్మల గారు మాట్లాడుతూ మహిళల మీద జరిగే దాడులను ఆకృతులను,మహిళలకు అన్ని రంగాలలో అభివృద్ధి చెందడం కోసం కృషి చేస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా సామాజిక పరివర్తన సంక్షేమ సంఘం జిల్లా చైర్ పర్సన్ మునుబర్తి నిర్మల,వైస్ చైర్ పర్సన్ కరిపే వనమాల,నిర్మల్ ఇంచార్జ్ రాణి,నర్సాపూర్ జి మండల ఇంచార్జ్ బర్కుంట ముత్తవ్వ, సభ్యురాలు టి. కవిత లు ఉపసర్పంచ్ ప్రభాకర్,రాజేందర్, సాగర్ లు పాల్గొన్నారు

# గోదావరి పుష్కరాలను విజయవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్– గోదావరి నది పుష్కరాలను విజయవంతం చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. సోమవారం రాత్రి దేవాదాయ శాఖ డైరెక్టర్ హనుమంత రావు, ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ లు తదితర అధికారులు గోదావరి నది పుష్కరాలు, ప్రత్యేకించి బాసరలో గోదావరి నది పుష్కరాల ఏర్పాట్లకు సంబంధించి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా వారు జిల్లాలో గోదావరి నది పుష్కరాలకు సంబంధించి ఏర్పాట్లు, బాసరలో చేపట్టిన పనులకు సంబంధించి వివరాలపై సమీక్షించారు. కలెక్టరేట్లోని తన ఛాంబర్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ వీసీలో భాగంగా మాట్లాడుతూ, రాబోయే గోదావరి నది పుష్కరాలకు పటిష్ట ఏర్పాట్లను చేస్తున్నట్లు తెలిపారు. ఇదివరకే సంబంధిత అధికారులు అందరితో, పుష్కరాల ఏర్పాట్లపై పలుమార్లు సమావేశం నిర్వహించినట్లు వివరించారు. బాసర జ్ఞాన సరస్వతి దేవాలయం, పుష్కర ఘాట్ వద్దకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున, దానికి తగ్గట్టుగానే ఏర్పాట్లను చేస్తామని చెప్పారు. పుష్కర ఘాట్ ల వద్ద భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, ఘాట్ ల నిర్మాణం, నీటి వసతి, మరుగుదొడ్లు, పార్కింగ్ తదితర వసతులు కల్పిస్తామని తెలిపారు. బాసర ఆలయానికి చేరుకునే విధంగా రోడ్లను




తీర్చిదిద్దుతామని అన్నారు. అవసరమైన నిర్మాణాలు చేపట్టి, భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బాసర ట్రిపుల్ ఐటీలో తాజా పరిస్థితిపై మంత్రి జూపల్లి సమీక్ష

అమృత్ తెలంగాణ బాసర న్యూస్ హైదరాబాద్, మార్చి 23 : బాసర ట్రిపుల్ ఐటీ (ఆర్జీయూకేటీ)లో నెలకొన్న పరిస్థితులు, విద్యార్థుల నిరసనలు, తదనంతరం సెలవులు ప్రకటించడం, తదితర అంశాలపై ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు సోమవారం హైదరాబాద్‌లో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. క్యాంపస్‌లో ప్రస్తుత స్థితిగతులను, విద్యార్థుల ఆందోళనల వెనుక ఉన్న కారణాలను బాసర ట్రిపుల్ ఐటీ వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్, ఓఎస్డీ మురళీ దర్శన్ మంత్రికి వివరించారు. క్యాంపస్‌లో విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో శాంతిభద్రతల దృష్ట్యా, ముందస్తు జాగ్రత్తగా సెలవులు ప్రకటించాల్సి వచ్చిందని వీసీ గోవర్ధన్ మంత్రికి తెలిపారు. విద్యార్థుల ప్రధాన డిమాండ్లు, సెలవుల ప్రకటనకు దారితీసిన పరిణామాలను ఈ సందర్భంగా మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. విద్యార్థులు ఎంతో ప్రతిభావంతులని, కేవలం ఆవేశంతో ఆందోళనలు చేస్తూ తమ ఉజ్వల భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని హితవు పలికారు. సమస్యలు ఏవైనా ఉంటే చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని, విద్యార్థుల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. క్యాంపస్‌లో మౌలిక వసతులు, విద్యా ప్రమాణాల మెరుగుదల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన అధికారులకు తేల్చి చెప్పారు. త్వరలోనే క్యాంపస్‌లో సాధారణ పరిస్థితులు నెలకొనేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు భరోసా కల్పించాలని వీసీని మంత్రి ఆదేశించారు. అసెంబ్లీ



సమావేశాల తర్వాత ట్రిపుల్ ఐటిని సందర్శించి, విద్యార్థులతో చర్చిస్తానని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.

# బడ్జెట్లో విద్యారంగానికి అరకొర నిధులు ఏబివిపీ

మెట్ పల్లి అమృత్ తెలంగాణ మార్చి 23: 2026-27 సంవత్సరానికి గాను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి అరకొర నిధులు కేటాయించడాన్ని నిరసిస్తూ మెట్పల్లి పాత బస్టాండ్ శాస్త్రి విగ్రహం వద్ద అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మెట్పల్లి శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా కన్వీనర్ మాడవేణి సునీల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంగళపల్లి మారుతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిన్న జరిగినటువంటి బడ్జెట్ సమావేశాల్లో అంకెల గారడితో విద్యారంగాన్ని పూర్తిగా నీరువార్యం చేస్తూ బడ్జెట్ ప్రవేశపెట్టింది. అసెంబ్లీ సమావేశాల్లో ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క 3,24,234 లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగింది. బడ్జెట్లో విద్యారంగానికి 26,734 కోట్లు కేటాయించడం అనేది కేవలం 7.9% నిధులు మాత్రమే కేటాయించడం సిగ్గుచేటు అని ఆరోపించారు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఎన్నికల హామీలు ఊహక అందలేనంత ఎత్తుగడలతో విద్యార్థులను నిరుద్యోగులను మభ్యపెట్టి విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తామని ప్రగల్బాలు పనికి కేవలం పేపర్ల ప్రకటనలకే పరిమితం అయిపోయిందని తెలిపారు. అధికారం వచ్చిన తర్వాత గత ప్రభుత్వం వలె విద్యారంగాన్ని పూర్తిగా తుంగలో తొక్కిస్తూ ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయకుండా పేద బడవు బలహీన మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తు ను గాలికి వదిలేసి అన్యాయం చేస్తుందని అన్నారు. గురుకుల పరిస్థితి మరి అధ్వానంగా తయారైందని మధ్యాహ్న భోజన పథకంలో అనేక రకాల అవకాతవకలు జరుగుతున్నాయని ద్వారా పేద విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని వాపోయారు. పాఠశాల స్థాయి నుంచి యూనివర్సిటీ స్థాయి వరకు అనేక రకాల ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్న ప్రభుత్వం మద్దు నిద్ర వేయడం లేదు. రిక్రూట్మెంట్ జాబ్ క్యాలెండర్ వుసే లేకుండా రాష్ట్ర బడ్జెట్ విద్యారంగాన్ని ఖూనీ చేసే విధంగా కుట్ర చేస్తుందని ఆరాధించారు. అలాగే యూనివర్సిటీలలో అవసరానికి తగ్గ వసతులు బోధన బోధనేతర సిబ్బంది లేని కారణంగా కొత్త కోర్సులు రాణి కారణంగా విద్యార్థులు ఉన్నత విద్యను మధ్యంతరాన వదిలేసే దుస్థితికి రాష్ట్ర ప్రభుత్వం దిగజార్చింది.




ప్రవేశపెట్టిన బడ్జెట్ను వెనక్కి తీసుకొని విద్యారంగానికి పెద్దపీటవేసి విధంగా అధిక ప్రాధాన్యత కేటాయిస్తూ 15% నిధులను కేటాయించాలని ఏబీవీపీ మెట్పల్లి శాఖ డిమాండ్ చేస్తుంది. లేనియెడల అసెంబ్లీ జరుగుతున్న సమయంలోనే నిన్ను అడ్డుకుంటామని,హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కన్వీనర్ మాడవేణి సునీల్. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మంగళపల్లి మారుతి. మెట్పల్లి నగర కార్యదర్శి కలికోట ప్రణీత్. మెట్పల్లి నగర సంయుక్త కార్యదర్శి ఆర్ సాయి కుమార్. ఇబ్రహీంపట్నం మండల కో కన్వీనర్ అజయ్.రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలను అందించడం అభినందనీయం

ఆలేరు.అమృత్ తెలంగాణ: గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం గ్రామ స్థాయిలోనే మెరుగైన వైద్య సేవలను అందించడం అభినందనీయమని గ్రామ సర్పంచ్ కంతి మధు అన్నారు. సోమవారం ఆలేరు మండలం శారాజిపేట గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ శిబిరాన్ని సర్పంచ్ కంతి మధు ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయమని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. శిబిరంలో వివిధ విభాగాలకు చెందిన నిపుణులైన డాక్టర్లు పాల్గొని రోగులకు పరీక్షలు నిర్వహించారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



సమావేశంలో మాట్లాడుతున్న నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్:- ఇందిరమ్మ ఇండ్లను ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతిపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అనుమతులు లభించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వెంట వెంటనే పూర్తి చేస్తూ ఉండాలని పేర్కొన్నారు. చివరిదశ పనులు మిగిలి ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వెంటనే పూర్తి చేసి, గృహ ప్రవేశాలు చేపట్టాలని అన్నారు. వారం వారిగా ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలు పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఇప్పటివరకు గృహ ప్రవేశాలు పూర్తి చేసిన ఇండ్ల వివరాలు, ఆయా దశల్లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల వివరాలు అధికారుల ద్వారా సమీక్షించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, హౌసింగ్ పిడి రాజేశ్వర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అసెంబ్లీ ముట్టడికి పిలుపు బిజెపి నాయకుల అరెస్ట్

## ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం: బిజెపి మండల అధ్యక్షుడు లింగారెడ్డి




ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ: మార్చ్ 23 తెలంగాణ రాష్ట్ర బిజెపి శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ అసెంబ్లీ ముట్టడికి పిలుపునియ్యడంతో ఇబ్రహీంపట్నం మండల బిజెపి నాయకులు పోవడానికి ప్రయత్నిస్తుండగా పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం జరిగింది

6 గ్యారంటీల అమల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది అని ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షుడు బాయిలింగారెడ్డి మాట్లాడుతూ చేతకాని ప్రభుత్వం రైతులకు రైతు రుణమాఫీ ఎగ్గొట్టి రైతులకు రైతుబంధు

ఎగ్గొట్టి మక్కా పంట చేతికొచ్చిన ఇంతవరకు కొనుగోలు ప్రారంభిం చకపోవడం దురదృష్టకరం. ఏ. హామీని నిలబెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు క్షమాపణ చెప్పి తప్పుకోవాలని డిమాండ్ చేస్తూ అక్రమ అరెస్టుల ద్వారా ఏం సాధిస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం అని నిలదీస్తున్నాం

# అమ్మా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రైస్ బ్యాగ్ ఛాలెంజ్ పోస్టర్ ఆవిష్కరణ.



మెట్ పల్లి అమృత్ తెలంగాణ మార్చి 23: దేశం కోసం,దేశస్వాతంత్రం కోసం బలిదానం చేసిన భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురు ప్రాణత్యాగానికి గుర్తుగా వారిని స్మరిస్తూ ఈరోజు బలిదాన్ దివాస్ సందర్భంగా మన ప్రాంతంలోని ఎవరు ఆకలితో బాధపడకుండా ప్రతి ఒక్కరికి ప్రతి రోజు అన్నాన్ని (అన్నదానం) అందించాలనే ఉద్దేశ్యంతో మెట్పల్లి పట్టణ RDO శ్రీ నరసింహ రావు చేతులమీదుగా రైస్ బ్యాగ్ ఛాలెంజ్ పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. నిరు పేదలకు, రోజు కూలీలకు, హాస్పిటల్ కు వచ్చే పేషెంట్ లకు ప్రతి ఒక్కరికి ప్రతిరోజు అన్నదానాన్ని ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికి కడుపునిండా భోజనం పెట్టాలనే ఉద్దేశ్యంతో రైస్ బ్యాగ్ ఛాలెంజ్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు అమ్మా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పుల్ల శ్రీనివాస్ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పుల్ల జగన్, బండరీ శివ, పొన్నం శ్రీనివాస్, పారిపెల్లి హరీష్, వేముల శివ, ఉదయ్ కుమార్, తోట అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి..

సూర్యాపేట.అమృత్ తెలంగాణ: యాసంగి సీజన్‌లో ధాన్యం సేకరణ కార్యక్రమాన్ని ఎటువంటి లోపాలు లేకుండా, పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. సోమవారం సూర్యాపేట సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో యాసంగి 2025--26 ధాన్యం కొనుగోళ్లపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ పాల్గొని సంబంధిత అధికారులకు కీలక దిశానిర్దేశాలు చేశారు.ఈ సమావేశంలో రైస్ మిల్లర్లు, రవాణా, కాంట్రాక్టర్లు, పోలీస్ శాఖ అధికారులు మరియు ఇతర సంబంధిత విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు. జిల్లాలో ఈ యాసంగి సీజన్‌లో సుమారు 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం లక్ష్యంగా నిర్ణయించబడింది అని కలెక్టర్ తెలిపారు. ఇందుకోసం ఐకేపీ , పీఏసీఎస్, మెప్మా, ఎఫ్‌పిఓ ఆధ్వర్యంలో మొత్తం 330 ధాన్యం కొనుగోలు కేంద్రాలు (పిపిసిలు) ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ నెలాఖరు నాటికి అన్ని కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేసి, వరి కోతలు ప్రారంభమయ్యే ప్రాంతాలకు అనుగుణంగా వెంటనే కొనుగోళ్లు ప్రారంభించాలని ఆదేశించారు. రైతులకు సులభంగా చేరుకునే విధంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, వారికి గరిష్ట సౌలభ్యం కల్పించాల్సిన అవసరాన్ని ఆయన స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా టెంట్లు, తాగునీటి సౌకర్యం, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, విశ్రాంతి ఏర్పాట్లు తప్పనిసరిగా కల్పించాలని సూచించారు. అలాగే ప్రతి కేంద్రంలో మద్దతు ధరలు, కంట్రోల్ రూమ్ నెంబర్లు, సెంటర్ ఇన్‌చార్జ్‌ల వివరాలు మరియు రైతులకు అవసరమైన సూచనలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

# భగత్‌సింగ్ పోరాట స్ఫూర్తి ఆదర్శం









వనపర్తి: అమృత్ తెలంగాణ: భగత్ సింగ్ పోరాట స్ఫూర్తిని ప్రజలంతా ఆదర్శంగా తీసుకోవాలని ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి అన్నారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో భగత్ సింగ్ 95వ వర్ధంతి సందర్భంగా చిట్యాల డబల్ బెడ్ రూమ్ కాలనీలో సోమవారం ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ వైద్యుడు డాక్టర్ ఎం.శ్రీనివాస్, డాక్టర్ సతీష్ రెడ్డి, ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి హాజరయ్యారు. కార్యక్రమానికి ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సాయిలీల అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమం ప్రారంభం సందర్భంగా..భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అరుణ జ్యోతి మాట్లాడుతూ భగత్ సింగ్ జీవిత చరిత్రను వివరించారు. చిన్న వయస్సులోనే దేశ స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను అర్పించిన మహోన్నత విప్లవకారుడిగా ఆయనను కొనియాడారు. యువతలో దేశభక్తిని పెంపొందించేందుకు, అన్యాయాలపై పోరాడే ధైర్యాన్ని పెంచేందుకు భగత్ సింగ్ జీవితం మార్గదర్శకమని పేర్కొన్నారు.

యువత సమాజంలో ఉన్న సమస్యలపై స్పందించి ప్రజల కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఆయన చేసిన త్యాగాలు వృథా కాకుండా సమానత్వం, న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.

మెడికల్ క్యాంపులో గ్రామ ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా అందించారు. ముఖ్యంగా మహిళలు, పిల్లలు, వృద్ధులకు ప్రత్యేక సేవలు అందించారు. ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ శుభ్రత, పోషకాహారం, నియమిత పరీక్షల అవసరాన్ని వైద్యులు వివరించారు.

ఈ కార్యక్రమంలో నర్సింగ్ కాలేజ్ లెక్చరర్ లత, విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు జితేందర్ గౌడ్, ఐద్వా జిల్లా కోశాధికారి కవిత, సహాయ కార్యదర్శి ఉమా, సహాయ కార్యదర్శి శాంతమ్మ, కాలనీ అసోసియేషన్ కమిటీ మెంబర్స్ జమీర్, మండ్ల రాజు, వినోద్, మాజీ కౌన్సిలర్ జములమ్మ, లక్ష్మీదేవమ్మ, కమలాదేవి, స్వప్న సుమిత్ర, ఆశ వర్కర్స్ ఏఎన్ఎంలు, నర్సింగ్ కాలేజ్ విద్యార్థినులు శ్రీకాంత్, జానకి రాముడు, ధనుంజయ్త దితరులు పాల్గొన్నారు.

# పట్టణంలోని ఈద్గాం చౌరస్తా వద్ద ట్రాఫిక్ డైవర్షన్ -- ఐదు దారుల రద్దీకి చెక్

## ప్రజల సౌకర్యార్థం ఈ నిర్ణయం -- ప్రజలు సహకరించాలి - నిర్మల్ ఏఎస్పీ సాయి కిరణ్, ఐపీఎస్



అమృత్ తెలంగాణలి నిర్మల్ న్యూస్ నిర్మల్ జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారిపై భారీ, అతి భారీ వాహనాల రాకపోకలు అధికంగా ఉండడం వల్ల ఈద్గాం చౌరస్తా వద్ద ప్రతిరోజూ ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయి. ప్రజల రాకపోకలకు అంతరాయం కలగడం, ట్రాఫిక్ జామ్‌లు పెరగడం వంటి సమస్యలను దృష్టిలో ఉంచుకొని, ప్రజల భద్రత మరియు సౌకర్యం కోసం ఈద్గాం చౌరస్తా వద్ద ట్రాఫిక్‌ను తాత్కాలికంగా డైవర్ట్ చేయడం జరిగింది. ఇందుకోసం ఈ ప్రాంతాన్ని ఒకేసారి బారికేడ్ తో క్లోజ్ చేయడం జరిగింది.

వాహనదారులు గమనించవలసిన మార్గదర్శకాలు:

1).మంచిర్యాల చౌరస్తా నుండి భాగ్యనగర్, ప్రియదర్శిని నగర్ వైపు వెళ్లే వాహనదారులు ఈద్గాం చౌరస్తా ద్వారా వెళ్లకుండా, సుమారు 100 మీటర్ల ముందుకు వెళ్లి యూ-టర్న్ తీసుకొని తమ గమ్యస్థానాలకు చేరుకోవాలి.

2).భైంసా, భాగ్యనగర్, ప్రియదర్శిని నగర్ నుండి వచ్చే వాహనదారులు ఈద్గాం చౌరస్తా వద్దకు రాకుండా, గోల్డెన్ ఫంక్షన్ హాల్ సమీపంలో యూ-టర్న్ తీసుకొని ఆదర్శనగర్, సిద్దాపూర్ వైపు ప్రయాణించవలసిందిగా కోరడమైనది.

ఈ చర్య తత్కాలికంగా ఇబ్బంది కలిగినా నిర్మల్ ట్రాఫిక్ కు ఇది మాత్రమే పరిష్కారం కాబట్టి,ఈ చర్యను తీసుకోవడం జరిగింది.ఎందుకంటే ఒకేసారి ఈద్గం చౌరస్తా దగ్గర ఐదు వైపుల నుండి వాహనాలు రావడం వల్ల ఎప్పుడు ఇది ట్రాఫిక్ జామ్ గా ఉంటుంది.

కాబట్టి ప్రజలు పై సూచనలను పాటించి, ట్రాఫిక్ నియంత్రణలో పోలీసులకు సహకరించవలసిందిగా నిర్మల్ జిల్లా పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# నూతన గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజ

కుభీర్ : అమృత్ తెలంగాణ: మండలంలోని జుమడా గ్రామమలో ఈ రోజు ఉపాధి హామీ నిధుల కింద 20 లక్షల నిధులు మంజూరు కావడంతో గ్రామపంచాయతీ భవనానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బషీర్ స్థానిక సర్పంచ్ అగ్గు మారుతి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని గ్రామాల అభివృద్ధికి పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేసి గ్రామాలను అభివృద్ధి పరిచేందుకు ఎంతో కృషి చేయడం జరుగుతుందని వారు చూపించారు. అదేవిధంగా మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ పనులు కొనసాగుతున్నప్పటికీ మళ్లీ రెండో విడతలు మరిన్ని ఇందిరమ్మ పథకాలు మంజూరు అయ్యేలా కృషి చేస్తామని అన్నారు. దీంతోపాటు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎకరానికి 6000 చొప్పున రైతు భరోసా నిధులు విడుదల చేయడం జరిగిందని అన్నారు. మిగతా 45 రోజుల్లో పూర్తిస్థాయిలో రైతు భరోసా నిధులు చేయడం జరుగుతుందని. వారు సూచించారు. ముఖ్యంగా గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణానికి భూ దాత గోవింద్ సింగ్ గ్రామస్తులు మండల నాయకులు శాలువ పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బంక బాబు శివాజీ. ఉప సర్పంచ్ శాంతాబాయి గ్రామస్తులు గౌతమ్ భగవాన్ గులాబ్ జీవన్ తదితరులు ఉన్నారు.

# పిడిఎస్ బియ్యం పంపిణీపై సమీక్ష సమావేశం

కాటారం:- అమృత్ తెలంగాణ: కాటారం మండల తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ఫెయిర్ ప్రైస్ (ఫ్రీ) షాప్ డీలర్లు, GPOలు, RI DTలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో డీలర్ల పాత్రపై విస్తృతంగా అవగాహన కల్పించారు. సమావేశంలో ముఖ్యంగా పిడిఎస్ బియ్యం పంపిణీ విధానం, వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. అధికారులు డీలర్లకు పలు సూచనలు జారీ చేశారు. డీలర్లు వినియోగదారుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా సేవలు అందించాలి, షాపులను నిర్ణీత సమయాలకు అనుగుణంగా నిర్వహించాలి, అనుమతిపత్రంలో పేర్కొన్న చిరునామా వద్దనే దుకాణం నిర్వహించాలి అని సూచించారు. అలాగే ప్రతి షాప్ ముందు నేమ్ బోర్డు, టైమ్ టేబుల్ తప్పనిసరిగా ప్రదర్శించాలి, స్టాక్ క్లోజింగ్ బ్యాలెన్స్‌ను సక్రమంగా నిర్వహించాలి అని ఆదేశించారు. ఇకపై మూడు నెలల రేషన్ పంపిణీపై కూడా సమావేశంలో చర్చించి, అన్ని ఎఫ్‌పిఎస్ డీలర్లు ముందస్తుగా సిద్ధంగా ఉండాలని అధికారులు ఆదేశించారు.

# సూపర్ హాట్ లో నేహాశర్మ కైపెక్కిస్తుందే!



నేహా శర్మ అందాల సరాగాల గురించి చెప్పాల్సిన పనిలేదు. బ్యూటీ సామాజిక మాధ్యమాల్లో వెల్లువలా విరుచుకుపడుతుంది. ఇన్ స్టాగ్రామ్.. ట్విట్టర్ వంటి మాధ్యమాల్లో రెగ్యులర్ గా టచ్ లో ఉంటోంది. నిరంతర ఫోటోషూట్లతో సెల్ఫీ షూట్లతో హీటెక్కిస్తుంటుంది. గడిపేస్తోంది. యూత్లో ఎప్పటికప్పుడుడు చర్చకొస్తుంటుంది. రేర్ గా సిస్టర్ ఐశాశర్మతోనూ ఫోటో సెషన్స్ లో పాల్గొంటోంది. అక్కా-చెల్లి ఇద్దరు కలిసి అందాల దాడికి దిగారంటే? ఆ కథ వేరుగా ఉంటుంది. అయితే ఈసారి అంతటి సాహసానికి పూనుకోలేదు. నేహా శర్మ సోలోగానే అందాల విందు చేసింది. ఇదిగో ఇక్కడిలా ఆరెంజ్ రంగు ఫ్లోరల్ దుస్తుల్లో అందాల ఆరబోతే పనిగా పెట్టుకుంది. క్లీవేజ్ షో సహా థైషో ఆద్యంతం కుర్రాళ్లలో సలపరం పుట్టిస్తుంది. సోఫాపై సగం మడిచిన కాలితో కాకలు రేపుతోంది. విరహావేదన భంగిమలో ఆద్యంతం ఆకట్టుకుంటుంది. షోల్డర్ లెస్ ఫ్లోరల్ క్యాజువల్స్ లో నేహా ఆహా అనిపిస్తుంది. ప్రస్తుతం ఈ ఫోటో అంతర్జాలంలో వైరల్ గా మారింది. నేహాశర్మ అభిమానులు ఆద్యంతం ఆసక్తికర కామెంట్లు పోస్ట్ చేస్తూ మరింత హీటెక్కిస్తున్నారు.

# అక్కడా సౌత్ భామలు సత్తా చాటాలంటోన్న రెజీనా!




రెజీనా కసాండ్రా టాలీవుడ్ లో అప్పుడప్పుడు కనిపించినా? కోలీవుడ్ ..బాలీవుడ్ లో మాత్రం బాగానే సినిమాలు చేస్తోంది. రెజీనా కసాండ్రా టాలీవుడ్ లో అప్పుడప్పుడు కనిపించినా? కోలీవుడ్ ..బాలీవుడ్ లో మాత్రం బాగానే సినిమాలు చేస్తోంది. సొంత భాష తమిళం అమ్మడిని బాగా ఆదుకుంది. వచ్చిన అవకాశాల్ని వినియోగిం చుకుని ఖాళీ లేకుండా పనిచేస్తోంది. ఆరేడేళ్లగా బాలీవుడ్ లో నూ సినిమాలు చేస్తోంది. ఇటీవల రిలీజ్ అయిన జాట్ కేసరి చాప్టర్ 2 చిత్రాలతో మంచి విజయాలు అందుకుంది. నటిగా రెజీనా మరింత పరిణతి చెందింది. ఐటం పాటల్లో సైతం అలరిస్తుంది. తాజాగా రెజీనా సౌత్..నార్త్ భామలను ఉద్దేశించి కొన్ని ఇంట్రెస్టింగ్ విషయాలు పంచుకుంది. ఆవేంటో ఆమె మాటల్లోనే. నేను పంజాబీ అమ్మాయి పాత్ర పోషించలేను. పోషించినా అది పరిపూర్ణం కాదు. కానీ ఒక పంజాబీ అమ్మాయి సౌత్ లో ఎలాంటి పాత్ర వచ్చినా పోషించగ లదు. అలాంటి వారిని చాలా క్లోజ్ గా చూసాను. సొంత భాషలో సినిమాలు చేయడం ఏ నటికైనా కంపర్ట్ గానే ఉంటుంది. కానీ ఒకే భాషకు పరిమితమైతే నటిగా పరిపూర్ణం అయినట్లు కాదు. ఎలాంటి పాత్ర పోషించినా ఆ పాత్ర ప్రభావ వంతంగా ఉండాలి. రెజీనా మంచి పాత్ర పోషించిందని మాట్లాడుకోవాలి. అంత ప్రభావాన్ని చూప గలిగే స్థాయికి చేరుకోవాలనేది నా ఆకాంక్ష. సౌత్ భామలు నార్త్ లో ఎక్కువ సినిమాలు చేయాలని కోరుకుం టున్నాను. అందకు భాష అడ్డంకిగా మారకూడదు. 20 సంవత్స రాలుగా పరిశ్రమలో ఉంటున్నాను. 2018 నుండి హిందీ సినిమాలు చేస్తున్నాను. ఈ ప్రయాణంలో సౌత్ భామలు నార్త్ లో కనిపించింది చాలా తక్కువ.

అక్కడ పరిశ్రమలో మన వాళ్లను చూడాలనుకుంటున్నాను. నేను హిందీలో ప్రావీణ్యం సంపా దించాను. చదవగలను..రాయగలను. కానీ మరింత పర్ఫెక్షన్ కోసం హిందీ ట్యూటర్ కూడా ఉన్నారు. భాషపై ఎంత పట్టుంటే? అంతగా పరిశ్రమలో రాణించగలం అంది.

# అల్లర్ల కేసులో నటి అరెస్ట్... బిగ్ ట్విస్ట్ ఏమిటంటే..?

గత ఏడాది బంగ్లాదేశ్ లో జరిగిన అల్లర్లకు సంబంధించిన కేసులో బంగ్లాదేశ్ నటి నస్రత్ ఫరియాను ఆదివారం పోలీసులు అరెస్ట్ చేశారు.గత ఏడాది విద్యార్థుల ఆందోళనలతో అనూహ్యరీతిలో ప్రధాని పీఠం నుంచి దిగిపోయిన షేక్ హసీనా.. ప్రస్తుతం భారత్ లో తలదాచుకుంటున్న సంగతి తెలిసిందే. ఆ సమయంలో ఆమె పార్టీ అవామీలీగ్ మద్దతుదారులైన హిందూ మైనారిటీలు, వారిప్రార్థనా మందిరాలపై పెద్ద ఎత్తున దాడులు జరిగాయి. ఈ క్రమంలో వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ సమయంలో యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత హసీనాపై హత్య సహా పలు అభియోగాలపై కేసులు నమోదయ్యాయి. నాడు ఆమె బంగ్లా నుంచి పారిపోయి భారత్ వచ్చేశారు. ఈ క్రమంలో ఆమె పార్టీ నేతలతోపాటు, సన్నిహితులపైనా హత్య కేసులు పెట్టారు.ఈ సమయంలో ఆమెబయోపిక్ లో నటించిన నటిపైనా కేసు పెట్టడం గమనార్హం.అవును.గత ఏడాది బంగ్లాదేశ్ లో జరిగిన అల్లర్లకు సంబంధించిన కేసులో బంగ్లాదేశ్ నటి నస్రత్ ఫరియాను ఆదివారం పోలీసులు అరెస్ట్ చేశారు. ఆదివారం ఉదయం ఢాకా నుంచి థాయిలాండ్ కు వెళ్తుండగా.. షాజలాల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ లోని ఇమ్మిగ్రేషన్ చెక్ పాయింట్ వద్ద ఆమెను అధికారులు కస్టడీలోకి తీసుకున్నారు! ఈ సందర్భంగా స్పందించిన ఢాకా ఎయిర్ పోర్ట్ ఇమ్మిగ్రేషన్ యూనిట్ వర్గాలు.హసీనా దేశాన్ని వదిలి పారిపోయిన సమయంలో జరిగిన అల్లర్లలో ఆమెపై హత్యాయత్నం కేసు నమోదయ్యిందని, అందులో భాగంగానే అధికారులు ఆమెను కస్టడీలోకి తీసుకున్నారని తెలిపాయి.



నేహామాలిక్ హాట్ ఇన్ వైట్

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com